అందరి సహకారంతో ఈ స్థాయికి..

త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి



ఇంద్రసేనారెడ్డిని సత్కరిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

కాచిగూడ: 'మీ అందరి ఆదరాభిమానాలు, ప్రోత్సాహంతోనే గవర్నర్ అయ్యా' అని త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి అన్నారు. భారత్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడ భారత్ కళాశాలలో ఇంద్రసేనారెడ్డి అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను 8వ తరగతి చదువుతున్నప్పుడే ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అనుసరిస్తూ బీజేపీలో పని చేస్తున్నానని తెలిపారు. గతంలో అనేకసార్లు ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించినా ఫలితం లేదన్నారు. త్రిపుర గవర్నర్‌గా నియమితులైనట్టు టీవీల్లో వార్తలు చూసే వరకు తనకే తెలియదని చెప్పారు. తనను గుర్తించి గవర్నర్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో త్రిపుర చిన్న రాష్ట్రమైనా అక్కడి పరిస్థితులు వేరుగా ఉంటాయన్నారు. అక్కడ బాల్య వివాహాలు ఎక్కువగా ఉంటాయని, డ్రగ్స్ వాడకం కూడా ఎక్కువేనని పేర్కొన్నారు. అంతేకాకుండా మెడికల్, ఎడ్యుకేషన్ హబ్‌గా త్రిపుర ఉందన్నారు. మిత్రులు, వివిధ పార్టీల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ తిరుపతిరావు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, ఎస్.రేణుక రెడ్డి, సీహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్.హరినాథ్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పుట్ట పాండురంగయ్య పాల్గొన్నారు.

ఇళ్ల కూల్చివేత అన్యాయం

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్



బస్తీవాసులతో మాట్లాడుతున్న లక్ష్మణ్

చిక్కడపల్లి: కోర్టు ఉత్తర్వుల పేరుతో దశాబ్దాలుగా నివాసముంటున్న వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. వివేకానందనగర్ బస్తీని బీజేవైఎం పూర్వ జిల్లా ఎ.వినయ్‌కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్‌తో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా దీక్షలు చేస్తున్నవారికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ.. బస్తీ ప్రజల సమస్యను కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడగా అధికారులు వెనక్కి తగ్గారని చెప్పారు. అయితే, కోర్టు ఉత్తర్వుల పేరుతో ఇళ్లను కూల్చివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు కొత్తగా ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస యాదవ్, బీజేపీ నేతలు శ్రీకాంత్, వీఎస్టీ రాజు, ఉమేశ్, మహమూద్, బాలకృష్ణ, పాలశ్రీను, సత్తిరెడ్డి, ప్రకాశ్‌యాదవ్, నర్సింహ, సాయికుమార్, దోనేటి సత్యం, సురేశ్, లక్ష్మీనారాయణ, అరుణ్‌కుమార్, సంతోశ్, ఆకుల అభిషేక్, ప్రశాంత్, సంపత్‌యాదవ్, డేవిడ్ తదితదరులున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్: విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు(సోమవారం) పలు ఫీడర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోశాల, బ్యాంక్ ఆఫ్ బరోడా ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు లోయర్ ట్యాంక్‌బండ్, అంబేడ్కర్ భవన్, గోశాల, రజాక్ కాలనీ, సర్దార్ జీ పంప్ హైజ్, టాటా నగర్, సింగారి బస్తీ, డీబీఆర్ మిల్, నర్మదా హాస్పిటల్, ఎమ్మెల్యే ముట్ట గోపాల్ రెసిడెన్సీ, మొయిన్ చికెన్ సెంటర్, గాంధీనగర్, విజయ బ్యాంక్, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్, సిటీ సెంట్రల్ లైబ్రరీ విద్యుత్ ఉండదు. అదేవిధంగా దోమలగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సిటీ సెంట్రల్ లైబ్రరీ, సుధా హోటల్, బాపూజీ నగర్, చిక్కడపల్లి, వివేక్‌నగర్, మోర్ సూపర్ మార్కెట్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, పార్శీవ్ వాడ, ఎంసీహెచ్ మార్కెట్, త్యాగరాజ గానసభ, దోమలగూడ, మార్కెట్ ఏరియా, జేబీ అపార్ట్‌మెంట్, దోమలగూడ, ఈసేవా, బాదమ్ గల్లీ, గ్యాస్ గోడౌన్, భారతీ స్కాట్స్ గంగా మహల్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

నేడు అయోధ్యకు 1,344 మంది

ముషీరాబాద్: అయోధ్య శ్రీరాముని దర్శనం కోసం సికింద్రాబాద్ నుంచి 1,344 మంది భక్తులు ప్రత్యేక ట్రైన్‌లో సోమవారం మధ్యాహ్నం వెళ్తారని బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో ట్రైన్ బోగీల ఇన్‌చార్జీలతో సమావేశమయ్యారు. బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రాం సమావేశానికి అధ్యక్షత వహించారు. బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ రమేశ్‌రాం మాట్లాడుతూ.. 1,344 మంది యాత్రికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గౌతంరావు, బీజేపీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీకె శంకర్‌రావు, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జీ రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు, బీజేవైఎం కన్వీనర్ గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి 'సికింద్రాబాద్' బీజేపీదే



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

కాచిగూడ: దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే శక్తి ప్రధానమంత్రి నరేంద్రమోదీకే ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అధ్యక్షతన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరోసారి బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దేశంలో ప్రస్తుతం మోదీ వేవ్ నడుస్తోందని, వరుసగా మూడవసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ గెలిచేది లేదని, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది కూడా లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి కూడా లేదని కనిపించడం లేదని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నేతలు వీరెల్లి చంద్రశేఖర్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత తదితరులున్నారు.

జాబ్ కేలండర్ విడుదలకు డిమాండ్



మాట్లాడుతున్న వెంకటేశ్

కాచిగూడ: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ కేలండర్ విడుదల చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణగూడలోని డీవైఎఫ్ఐ నగర కార్యాలయంలో జరిగిన హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యం వల్ల రద్దయిన గ్రూప్ 1 పరీక్షలను తిరిగి నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ కోసం తక్షణమే డీఎస్సీ విడుదల చేయాలని కోరారు. అప్పటి వరకు నిరుద్యోగ యువతకు రూ.5 వేలు భృతి ఇవ్వాలని కోరారు. సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎండీ జావేద్, డి.హస్మి, శృతి, అనిల్, జి.రవి, పి.ప్రవీణ్ తదితరులున్నారు.

16న సీఐటీయూ గ్రామీణ బంద్



సమావేశంలో మాట్లాడుతున్న హేమలత

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హేమలత మాట్లాడారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టాన్ని కలిగించేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అంతేకాకుండా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు కుట్ర చేస్తోందన్నారు. అనంతరం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ.. కేరళకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలన్నారు. అక్కడి ప్రభుత్వం.. ప్రభుత్వరంగ సంస్థలను కొనుగోలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. 16న జరగనున్న గ్రామీణ బంద్‌లో వామపక్ష పార్టీలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట రాములు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, ఉపాధ్యక్షులు బి.హేమలత, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షుడు భూపాల్, మూడ్ శోభన్ నాయక్ పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరాధ్యుడు 'మఖ్దూమ్'



మొహినొద్దీన్ విగ్రహం వద్ద నివాళిలర్పిస్తున్న నేతలు

కవాడిగూడ: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ కవి, కమ్యూనిస్టు నేతగా పేదల ఆరాధ్యుడిగా మఖ్దూమ్ మొహినొద్దీన్ కీర్తి గడించారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్ బోస్ కొనియాడారు. మఖ్దూమ్ మొహినొద్దీన్ 116వ జయంతి సందర్భంగా ఆదివారం ట్యాంక్‌బండ్‌లోని మొహినొద్దీన్ విగ్రహానికి సీపీఐ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ.. రైతాంగం చేపట్టిన తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన వ్యక్తి మొహినొద్దీన్ అని గుర్తుచేశారు. ఆ పార్టీ ర్యదర్శి ఎస్.ఛాయాదేవి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం మొహినొద్దీన్ పోరాడారన్నారు. కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బొల్లే స్టాలిన్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.శ్రీకాంత్, పడాల నళిని, నేతలు ఆరుట్ల రాజ్‌కుమార్, సీహెచ్ శ్రీనివాస్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



శిబిరానికి హాజరైన ప్రజలు

ముషీరాబాద్: దక్షిణ భారత సేవా సమాజ్, పైడి రాకేశ్‌రెడ్డి ఫౌండేషన్ సెవెన్ స్టార్, జీజీ హస్పిటల్ సౌజన్యంతో హరినగర్ మైదానంలో జరిగిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌నకు స్పందన లభించింది. పైడి రాకేశ్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితారెడ్డి, జీజీ హాస్పిటల్ ఫౌండర్ గంగాధర్‌గుప్తా క్యాంప్‌ను ప్రారంభించారు. దాదాపు 500 మంది పరీక్షలు చేయించుకొని, ఉచితంగా మందులు తీసుకున్నారు. కార్యక్రమంలో దక్షిణ భారత సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు బీవనపల్లి రమేశ్, ఉపాధ్యక్షుడు రావర్తి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రవి, కోశాధికారి గడ్డం నవీన్, సెక్రటరీ ఎల్లెందుల రాకేశ్, జాయింట్ సెక్రటరీ జెరిపోతుల వాసు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇరెల్లి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాజ్‌కు ఘన నివాళి

కాచిగూడ: మున్నూరుకాపు మహాసభ ఎన్ఆర్ఐ కమిటీ కన్వీనర్ ఆకుల శ్రీరాజ్ మరణం తమకు తీరని లోటు అని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు అన్నారు. శ్రీరాజ్ సంతాపసభ ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో జరిగింది. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చేపూరి వెంకటేశ్వరరావు, చెలిమెల ప్రదీప్, దువ్వ చంద్రకాంత్, గండు సతీశ్, ఎనుగుల హరీశ్, ఉదయ్, చందర్, మహేశ్, సాయి ప్రసాద్, దయానంద్, గణేశ్, రవి, తదితరులున్నారు.

సన్మానం



నల్లకుంట: పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి టీపీసీసీ కార్యదర్శి ఎ.యాదగిరిగౌడ్ లక్‌పతి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు యాదగిరి గౌడ్ ఆదివారం వెంకయ్యనాయుడుని సన్మానించారు.

ఆహ్వానం



కాచిగూడ: ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ గాందే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరారు. సుధాకర్ గాందేకు బీజేపీ కండువా కప్పి కిషన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. సామాజిక సేవలో ముందుండే సుధాకర్ తమ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు.

నియామకం



నియామకపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

ముషీరాబాద్: తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కొంగ కరుణశ్రీ ఎన్నికయ్యారు. ఆదివారం విద్యానగర్ బీసీ భవన్‌లో వివిధ బీసీ సంఘాలు, మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా కరుణశ్రీ నియామక పత్రం అందుకున్నారు. బీసీ సంఘాల నాయకులు రాజేందర్, నీల వెంకటేశ్, నిరంజన్, బాలయ్య, నిఖిల్, రేణుక, లావణ్య ఉన్నారు.

ఆశాభావం

కాచిగూడ: కుల గణనపై తాను సుప్రీంకోర్టులో వేసిన కేసుపై త్వరలో తీర్పు రాబోతుందని, దీంతో దేశంలో బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ పోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కుల గణననకు అనుకూలంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అయితే, తాను సుప్రీంకోర్టులో వేసిన కేసుపై కుల గణన సాధ్యం కాదని మోదీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని గుర్తుచేశారు. కానీ, కుల గణన చేసి రిజర్వేషన్లు పెంచడం సాధ్యమవుతుందని బిహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వం నిరూపించిందన్నారు.

అన్నదానం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఎల్ఐజీలోని రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎ.శ్రీహరి, గోపాల్‌సింగ్, పీవీ నిరంజన్‌రెడ్డి, డాక్టర్ సునీల్, అశ్విన్ ముదిరాజ్, కుమార్, రాములు తదితరులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న సభ్యులు

ముషీరాబాద్: ఆర్యవైశ్యుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని ఫెడరేషన్ ప్రతినిధులు కలవనున్నట్లు చెప్పారు. ఆదివారం ముషీరాబాద్‌లోని వైద్య భవన్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కల్చరల్ కమిటీ యువజన విభాగ చైర్మన్ ప్రమాణస్వీకారం, పది మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదును చేపడతామని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కల్చరల్ కమిటీ యువజన విభాగం ద్వారా కళారంగాలలోని ఆర్య వైశ్యులను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఫెడరేషన్ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి మాట్లాడుతూ.. ఐఏఎస్ చదువుతుతున్న పేద ఆర్యవైశ్యులకు ఇప్పటి వరకు 35 మందికి లక్ష రూపాయల చొప్పున సాయం చేశామన్నారు. సమావేశంలో కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, అడిషనల్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, రాష్ట్ర యువజన కమిటీ అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి సంతోశ్, సత్యనారాయణ, నారా యణ, చంద్రయ్య, శ్రీనివాస్‌గుప్తా, మహిళా వి భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల, కోశాధికారి జగతి, చీఫ్ ఆర్గనైజర్ మణిమాల పాల్గొన్నారు.

యువజన విభాగం నియామకం

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నూతన కల్చరల్ కమిటీ యువజన విభాగ రాష్ట్ర చైర్మన్‌గా వందనపు శైలేశ్ గుప్తా, కో చైర్ పర్సన్‌లు అనూరాధ, కృష్ణవేణి, స్వాతి, సుష్మా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు జి.శ్రీనివాస్, వీరేశం, భాస్కర్, శివకుమార్, గోవింద్, వెంకట్‌రాజు, అనిల్ బాధ్యతలు చేపట్టారు.

'బడ్జెట్‌లో మత్స్యకారులకు మొండిచేయి'

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో మోదీ సర్కార్ మత్స్యకారులను విస్మరించిందని మత్స్య కార్మిక సంఘం జాతీయ అధ్యక్షుడు దేబుశేషు బర్మన్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జాతీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దేబుశేషు బర్మన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ వల్ల మత్స్యకారులకు ఎలాంటి ఉపయోగం లేకుండాపోయిందన్నారు. మత్స్యకారులతో పాటు పేద ప్రజలకు కూడా ఈ బడ్జెట్‌తో ఒరిగేదేమీ లేదని విమర్శించారు. మోదీ పాలనలో మత్స్యకారుల జీవన స్థితిగతులు మరింత దుర్భరంగా మారాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కాలుష్యం వల్ల చనిపోయిన చేపలకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పులినిల్ల స్టాన్లీ, రాష్ట్ర అధ్యక్షుడు గోరెంక్ల నర్సింహ, జాతీయ ఉపాధ్యక్షుడు టి.మనోహర్, జి.మమత, ఉమా, కె.శ్రీనివాస్, కొప్పు పద్మ, ఎం.జగదీశ్, అరుణ తదితరులున్నారు.

ఆరోగ్యమిత్రల అభ్యున్నతికి డిమాండ్



రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో పని చేస్తున్న ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కేడర్ కల్పించాలని రాష్ట్ర ఆరోగ్య మిత్ర అసోసియేషన్ అధ్యక్షుడు గిరి యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. ఆరోగ్య మిత్రలకు కనీస వేతనం రూ.35 వేలతో పాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని కోరారు. పదహారేళ్లుగా పీహెచ్‌సీలో పని చేస్తున్న ఆరోగ్య మిత్రలను యథావిధిగా పీహెచ్‌సీలోనే కొనసాగించాలని, ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం నుంచి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో పాటు ఉద్యోగులందరికి హెల్త్ కార్డు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు భూపాల్, ఎండీ ఫసియుద్దీన్, కె.యాదా నాయక్, ఎ.కవిత పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..



జగదీశ్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

చిక్కడపల్లి: గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డీసీసీ నూతన ప్రధాన కార్యర్శిగా నియమితులైన ఆ సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్ బాబును ఆదివారం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగదీశ్‌బాబు మాట్లాడుతూ.. గంగపుత్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాక రవిప్రసాదం, గుండు సురేందర్, వెంకటేశ్, రాజ్‌కుమార్, రాజు, శంకర్, రమేశ్, రాజు, పాక జ్ఞానేశ్వర్, సుజాత, ధనలక్ష్మి, సుమలత, శివరంజని, భారతి తదితరులున్నారు.

ఆకట్టుకున్న హరికథా సప్తాహం



కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు

నల్లకుంట: శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హరికథా సప్తాహం విశేషంగా అలరిస్తోంది. హరికథా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం మడమల రాంబాబు భాగవతార్ 'మహాకవి కాళిదాసు' హరికథా గానం ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ పాఠశాలల విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎ.రామలింగేశ్వర రావు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి తెలంగాణ చీఫ్ లీగల్ అడ్వైజర్ పి.రమణ ప్రసాద్, రచయిత ఆచార్య ముదిగొండ శివప్రసాద్, శంకరమఠం నల్లకుంట బ్రాంచ్ హెడ్ కె.కృష్ణారావుతో కలిసి హరికథకుడు రాంబాబు భాగవతార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్, కార్యదర్శి మద్దాళి రఘురామ్ పాల్గొన్నారు.

వీనుల విందుగా త్యాగరాజ కీర్తనలు

శ్రీరామ గానసభ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం న్యూ నల్లకుంట శ్రీ సీతారామాంజనేయ సరస్వతి ఆలయం త్యాగరాజ స్వామి కీర్తనలతో మార్మోగింది. ఈ సందర్భంగా కచ్చపి సంగీత అకాడమీ విద్యార్థులు, ప్రముఖ సంగీత విద్వాంసుడు కె.శ్యామ్‌కుమార్ గాన కచేరి ఆహుతులను అలరించింది. ఇందుకు అనంత శర్మ, శ్రీకాంత్, విద్యాసాగర్, బాల సుబ్రహ్మమణియన్ వాద్య సహకారం అందించారని శ్రీ రామగాన సభ కార్యదర్శి కొణికి శ్రీనివాస శర్మ తెలిపారు.

అంబేడ్కర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నిర్దిష్ట ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అంబేడ్కర్ కళాశాల డైరెక్టర్ ఎస్.రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ భవానీ తెలిపారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన రిషికాంత్, భవానీ మాట్లాడారు. కార్యక్రమంలో పీజీ విభాగ హెచ్ఓడీ డాక్టర్ ఎస్.వెంకటేశ్, డాక్టర్ విజయేందర్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శాంతి దీక్షకు మద్దతివ్వాలి

కాచిగూడ: అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 9న ఇందిరాపార్కు వద్ద శాంతి దీక్ష చేపట్టనున్నారు. ఈమేరకు దీక్షకు మద్దతు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని శనివారం ఓబీసీ సెంట్రల్ కమిటీ జాతీయ అధ్యక్షురాలు ఎం.భాగ్యలక్ష్మి కలిసి మద్దతు కోరారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో కాదురి అబ్బయ్య, రచ్చ శ్రీనివాస్, యు.చిన్నయ్య, ఎస్.రవికుమార్ ముదిరాజ్, మంజులత యాదవ్, బిట్కూరి అంబిక ఉన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

కాచిగూడ: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లయన్ సామ్రాట్ పద్మశాలి రూపొందించిన నూతన సంవత్సర కేలండర్, డైరీని కందగట్ల స్వామి ఆవిష్కరించారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల, ఇంజినీర్ విభాగం జాతీయ అధ్యక్షుడు పుట్ట పాండురంగయ్య, కత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గాయకులకు 'ధృతి' సహకారం

చిక్కడపల్లి: ఎందరో గాయకులకు తమ వేదికపై అవకాశాలు కల్పిస్తున్న ధృతి, ఇషాన్ సంస్థలను ప్రముఖ వీణా వాయిద్యకారిణి పెరి సీత అభినందించారు. ఆదివారం త్యాగరాయ గానసభ వేదికపై సాంస్కృతిక సేవా సంస్థ విజయ క్రియేషన్స్ ప్రారంభ వేడుకలలోనూ ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ.. ధృతి మ్యూజికల్ అకాడమీ ఇషాన్ ఫౌండేషన్ స్థాపకులు పెరి నాగేశ్వరరావు, పెరి విజయలక్ష్మి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సినీ పాటల విభావరీలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు త్రినాథరావు పెరి కామేశ్వర్ రావు, గానసభ అధ్యక్షుడు కళా జనార్థనమూర్తి పాల్గొన్నారు.

ఓబీసీ కులగణన తీర్పుపై ఆశలు

కవాడిగూడ: దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన చేపట్టి.. ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ పోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణన అంశంపై సుప్రీంకోర్టులో జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ పోరం ఆధ్వర్యంలో వేసిన కేసుపై తీర్పు వెలువడనుందన్నారు. తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఢిల్లీలోని తెలంగాణ, ఆంధ్ర భవన్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల పరుశురాం, జేఎన్‌యూ విద్యార్థి నాయకుడు సంపత్, దీపక్ పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించాలి

కవాడిగూడ: నగరంలోని అతిపెద్ద పార్కుల్లో ఒకటైన ఇందిరా పార్కు వాకర్స్ అసోసియేషన్‌కు ఇరవై ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అంతేకాకుండా కొంతమంది ప్రతినిధులుగా చలామని అవుతూ ఇందిరాపార్కు సమస్యలు పట్టించుకోవట్లేదని వారు ఆరోపించారు. ఈమేరకు ఆదివారం ప్రతినిధులు భవానీ శ్రీనివాస్, వి.రవీందర్‌రెడ్డి, కె. హనుమాన్‌గౌడ్, విజయలక్ష్మి, నర్సింగరావు పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



సమితి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు